# కర్నూలు । నంద్యాల వార్త

3 ఆగస్టు , 2022 బుధవారం పేజీలు 4


## స్వాతంత్ర్య సంబరాలు అంబారాన్ని అంటాయి

**- రికార్డుల్లో ప్రభంజనం సృష్టించిన మాంటిస్సోరి పాఠశాల**



**కర్నూలు విద్య,ఆగష్టు 2, ప్రభాతవార్త:** అజాదికా అమృత్ మహోత్సవం 75వ స్వాతంత్ర్య కార్యక్రమంలో భాగంగా కర్నూలు ఏ క్యాంపులో ఉన్న మాంటిస్సోరి పాఠశాలలో స్వాతంత్ర్య సంబరాలు అంబరాన్ని అంటాయి. మంగళవారం జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఈకార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా కర్నూలు మాజీ ఎంపీ టిజి వెంకటేష్, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, హాఫీజ్‌ఖాన్, మేయర్ బి వై రామయ్య, కమిషనర్ భార్గవ్‌తేజ, మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ నరేంద్రనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, కార్పొరేటర్ పద్మలతలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర భ్ంగా వారు మాట్లాడుతూ పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న ప్రతిఒక్క ఉద్యమకారున్ని గుర్తుచేసుకోవాలని ఈనాటి యువత స్వాతంత్ర్యం గురించి వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈసందర్భంగా ప్రధానమంత్రి మోధీ పిలుపునందుకొని భారతదేశ బౌగోలిక ప్రాంతాలను అచార వ్యవహారాలను,నృత్య రీతుల ప్రదర్శిస్తు 3785 మంది విద్యార్థులు భారతమాతకు వందేమాతరం అంటూ నినదిస్తు సాగిన గీతాలాపనతో మాంటిస్సోరి ప్రాంగణం మారుమోగింది. వండర్ బుక్‌అఫ్ వరల్డ్ రికార్డ్సు, నోబుల్‌బుక్ రికార్డ్సు అనే నినాదా లతో మారుమోగింది. కార్య క్రమంలో మాంటిస్సోరి స్కూల్ తరుపున రాజశేఖర్, శశికళ, స్వర్ణలత, రమాజ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య సంబరాలు ఆగష్టు 15 వరకు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

## తెలుగుగంగకు నీరు.. రైతన్న గుండెల్లో జోరు



**బండిఆత్మకూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త:** ఎగువరాష్ట్రాల్లో కురుస్తున్న ప్రభావంతో కృష్ణానదికి వరద రావడంతో శ్రీశైల జలాశయం నిండుకుండలా మారింది. శ్రీశైలం మిగులు జలాల ద్వారా పోతిరెడ్డి పాడు నుంచి తెలుగుగంగ కాల్వలో అంతర్భాగమైన వెలుగుగోడు రిజర్వాయర్‌కు నీరు రావడంతో రిజర్వాయర్ సామర్థ్యం 16 టిఎంసిలు కాగ ప్రస్తుతం 15 టిఎంసిల నీరు నిల్వ ఉండడంతో గతనెల 31న శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో రిజర్వాయర్‌లోని నీటిని తెలుగుగంగ కాల్వకు నీటిని విడుదల చేయడంతో రైతన్నలు సంతోషం వ్యక్తం చేశారు. గత రెండు రబీసీజన్‌లో నీరు లేక రైతులు అల్లాడిపోయారు. పంటలు పండక రైతన్నలు అప్పులకూబిలో మునిగిపోయారు. ఈసారి ఖరీఫ్‌సీజన్‌లోనైనా పంటలు పండి తాము రుణాల నుంచి విముక్తి కలగాలని రైతులు తెలిపారు. తెలుగుగంగ కాల్వకు నీటిని విడుదల చేసినందుకు ఎమ్మెల్యే, ఎంపీలకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# పొంగిన వాగులు.. వంకలు

**భారీ కోతకు గురి అయిన ఎస్.ఆర్.బి.సి.కట్ట**





మిడుతూరు మండలంతో పాటు ఇతర ప్రాంతాలలో మంగళవారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి వాగులు వంకలు ఏకమై ప్రజా జీవనానికి ఇబ్బంది కరంగా మారింది. జలకనూరు గ్రామ పరిధిలో నక్కలవాగు పొంగిపొర్లడంతో గ్రామ సమీపంలోని మంచాలకట్టకు వెళ్ళేరహదారిలోనే ఎస్.ఆర్.బి.సి.కాలువ కట్ట వాగు ఉధృతికి భారీగా కోతకు గురై నీరు అంత కాలువలోకి వెళుతున్నాయి. అదే విధంగా కుందూవాగు తన ఉగ్రరూపం ప్రదర్శించడంతో 49.బన్నూరు, చింతపల్లి, జలకనూరు గ్రామాల్లోని బ్రిడ్జిలపై భారీగా నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రస్తుతానికి నంద్యాల రహదారిలోనే తలముడిపి గ్రామం వద్ద కుందూనీరు రహదారిపై చేరుకోవడంతో బ్రిడ్జికి ఇరువైపుల వాహనాలు నిలిచి పోయాయి. గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అయింది. అలాగే చింతలపల్లి ఖాజిపేటల మధ్య జలకనూరు వద్ద కుందూనది బ్రిడ్జిపై ప్రమాధకరంగా ప్రవహించడంతో ఆయా గ్రామాల ప్రజలు ఎక్కడికి పోలేని పరిస్థితి నెలకొంది. అదే విధంగా కాకిలేరు వాగు కూడ నిండుగా ప్రవహించడం జరిగింది. ఎస్సై మారుతిశంకర్ కుందూనది ప్రమాదకరంగా ప్రవహించే ప్రాంతాలలో ముందు జాగ్రత్తలలో భాగంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు.

**మిడుతూరు, ప్రభాతవార్త:**

## భారీ వర్షానికి నీట మునిగిన.. పంట పొలాలు

- ఉప్పొంగిన మాధవరం తోలువాగు
- మూడు గంటల పాటు ప్రయాణికుల ఇబ్బందులు
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు



**మంత్రాలయం, ఆగష్టు 2,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలో సోమవారం రాత్రి భారీ వర్ షం కురిసింది. ముఖ్యంగా మండల పరిధిలోని మాధవరం, రాంపురం, కాచాపురం, రచ్చుమర్రి, మాలపల్లి, పరమాన్‌దొడ్డి, సింగరాజన హళ్ళి, వగరూరు, వి.తిమ్మాపుర ం, బూదూరు, సూగూరు, చిలకలడోణ, కల్లుదేవకుంట, చెట్నె హళ్ళి, మంత్రా లయం గ్రామాల్లో ఈ భారీ వర్ షం కురిసింది.మండలంలో సుమారు 44.2 ఎంఎం వర షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. మండలంలో కురిసిన ఈ భారీ వర్షానికి మండలం లోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలు నీట మునిగాయి. మండల పరిధిలోని మాధవరం, రచ్చుమర్రి గ్రామాల్లోని పంట పొలాల్లో ఈ వర షపునీరు మోకాళ్ళ లోతు వచ్చి చేరింది.గత రెండు రోజుల క్రితం కురిసిన వరా షనికి పొలాలు ఇంకా ఆరనేలేదు.మరలా ఇప్పుడు భారీ వర షం కురియడంతో రైతులు సాగుచేసిన పత్తిమొక్కలు కుళ్ళిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్,ఏఈఓ నరసింహుడు ఆధ్వర్యంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. మాధవరం గ్రామంలో సుమారు 250 ఎకరముల పంట పొలాల్లో వర షపునీరు ఆగినట్లు అధికా రులు గుర్తించారు. అధేవిధంగా రచ్చుమర్రి గ్రామంలో సైతం పంటలు మునిగినట్లు రైతులు పేర్కొన్నారు.ఈ భారీ వరా షనికి మండలంలోని మాధవరం గ్రామ శివారులో ఉన్న తోలువాగు ఉప్పొంగింది. వాగుపైన సుమారు ఐదు అడుగుల ఎత్తువరకు వర షపునీరు ప్రవహించడంతో వాహన దారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై విచ్చేసే భక్తులు రైలు మార్గం ద్వారా వెళ్ళాలంటే ఈ తోలు వాగు దాటి వెళ్ళాలి. ఉధృతంగా ప్రవహిస్తుండడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సుమారు కిలో మీటర్ వరకు రెండు వైపులా వాహనాలు నిలిచిపోయాయి. అధికా రులు స్పందించి ప ంటలు నీట ముని గిన రైతులను ప్రభుత్వం రైతులు తోలువాగుపై వంతెన నిర్మించాలని ప్రయాణికులు, కోరుతున్నారు.



## ఏపి హైకోర్టు ఆవశ్యకత కర్నూలుకు ఎంతో ఉంది



2లో

కర్నూలు లీగల్,ఆగష్టు 2,ప్రభాతవార్త రాయలసీమలోని కర్నూలు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఏర్పాటు చేయడం ఒక చారిత్రాత్మక అవసరమే కాకుండా రాష్ట్రంలోని మూడు ప్రాంతాల సమతుల్య అభివృద్ధికి అత్యంత ఆవశ్యకతని సీనియర్ న్యాయవాది,అడ్వకేట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాయలసీమ అధ్యక్షులు వై.జయరాజ్ అన్నారు. 1937లో కోస్తాంధ్ర,రాయలసీమ ప్రాంతాల నాయకుల మధ్యన జరిగిన చారిత్రాత్మక శ్రీబాగ్ ఒడంబడిక మేరకు ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని ఉంటే హైకోర్టు రాయలసీమలోని కర్నూల్‌లో ఏర్పాటు చేయాలనే ఒడంబడిక ఉందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు కర్నూలు రాజధానిగాను ఆంధ్ర ప్రాంతంలోని గుంటూరులో హైకోర్టును అప్పట్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తిరిగి 2014లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ ప్రాంతం విడిపోయి తిరిగి 1953నాటి పరిస్థితి పునరుద్ధరించబడిన క్రమంలో శ్రీ బాగ్ ఒడంబడిక మేరకు రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తే ఏపి హైకోర్టు కర్నూల్‌లో ఏర్పాటు చేయాల్సి ఉందని జయరాజ్ డిమాండ్ చేశారు. హైకోర్టు ఏర్పాటుకు నాడు న్యాయవాదులు,విద్యార్థి సంఘాలు చేసిన ఉద్యమపోరు ఫలితం ఇంకా కార్యరూపం దాల్చలేదన్నారు. 2022 మార్చి 3న ఇచ్చిన తీర్పు వలన రాష్ట్ర హైకోర్టు తరలింపుకు మరిన్ని న్యాయపరమైన ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. గత అసెంబ్లీ సమావేశాలలో రా ష్ట్ర ప్రభుత్వం హైకోర్టును కర్నూలుకు మార్చి కర్నూలు న్యాయ రాజధానిగా చేస్తామని ప్రకటించడం ఆహ్వానించదగిందే అయినా అందుకు తగిన క్రియాశీలక చర్యలు తీసుకోలేకపోవడం విచారకరమన్నారు. పార్లమెంటులో 2022 జూలై 26న కే ంద్ర న్యాయశాఖ మంత్రి ఒక ప్రకటన చేస్తూ ఆం ధ్రప్రదేశ్ ప్రభుత్వం 2020జనవరి నెలలో కర్నూలును న్యాయ రాజధానిగా ప్రతిపాదిస్తూ కే ంద్రానికి నివేదిక పంపిందని అయితే దానితో పాటు శాసన రాజధాని,పాలన రాజధాని ప్రతిపాదనలు రావాల్సి ఉండడంతో అది అక్కడే ఆగిపోయిందనే మంత్రి మాటలు జయరాజ్ గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర హైకోర్టును కర్నూలుకు మారుస్తూ ఎటువంటి సమగ్ర ప్రతిపాదనలు అయితే పంపలేదని ఏపి ప్రభుత్వం,రాష్ట్ర హైకోర్టు ఉభయులు ఈవిషయమై అవగాహనకు వచ్చి ప్రతిపాదనలు పంపితే కేంద్రం దానిని...

## ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

**- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే**



**ఓర్వకల్లు,ఆగష్టు 2, ప్రభాతవార్త:** ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర్ రావు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సంబంధిత అధికారులకు అదేశించారు. మంగళవారం ఉశేనాపురం, ఉప్పలపాడు గ్రామ సమీపంలోని నవరత్నాలు పేదలందరికి ఇళ్ళ పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో చేపడుతున్న ఇళ్ళ నిర్మాణాలను జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర్‌రావు, ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉశేనాపురం జగనన్న కాలనీ లేఅవుట్‌లో 104 ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని బెస్‌మెంట్‌స్థాయిలో 76, రూఫ్‌లెవల్‌లో 1, స్లాబ్ వేసిన 2, నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని త్వరగా పూర్తిచేయాలని అధికారులను అదేశించారు. ఉప్పలపాడు గ్రామంలో జగనన్న కాలనీ లేఅవుట్‌లో 113 ఇళ్ల నిరా ్మణాలు జరుగుతున్నాయని లబ్దిదారుల కోరిక మేరకు జగనన్న లేఅవుట్‌లో కరెంటు స్థంబాలు పాతి నిర్మాణాలకు కరెంటు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహాశీల్దార్ శివప్రసాద ్రెడ్డి, ఎంపిడిఓ శివనాగప్రసాద్, హౌసింగ్ అధికారి రామయ్య, ఎంపిపి తిప్పన్న, జడ్పీటిసి రంగనాథ్‌గౌడ్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నంద్యాల డిఇఓగా.. వసుంధరాదేవి

**- రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ..**



**నంద్యాల విద్య, ఆగష్టు 2, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాకు నూతనంగా కర్నూలులోని బిఇడి కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న పి వసుంధ రాదేవిని నంద్యాల డిఇఓగాను నియమిస్తు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్‌కుమార్ ప్రత్యేక ఉత్తర్వులు అర్‌సి నం. ఇఎస్ఇఓ 2-12/35/2021 -ఇఎస్‌టి2 -సిఎస్ఇ-1 ప్రకారం ఉత్తరు ్వల ప్రకారం జారీచేశారు. గతంలో డిఇఓగా పనిచేస్తున్న బత్తుల సత్యనారాయణమూరి తన ఆరోగ్యం సరిగా లేక లాంగ్ లీవ ్పెట్టడంతో పాటు వాలంటరీ రిటైర్‌మెంట్ దరఖాస్తు చేసుకున్నారు ఈనెల 31న విధుల్లో చేరి వాలంటరీ రిటైర్డుమెంట్ కానున్నారు. గతనెల 27వ తేది నుంచి ఈపోస్టు ఖాళీగా ఉండడం జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు రెండు రోజులు తాతాల్కింగా ఎఫ్ఎస్‌సిగా డిప్యూటి డిఇఓగా ఉన్న అనురాధను డిఇఓగా కొనసాగారు. ప్రస్తుతం రాష్ట్ర ఉన ్నతాధికారుల అదేశాల మేరకు నంద్యాల డిఇఓగా వసుంధ రాదేవిని నియమించారు. ఈమే గురువారం విధుల్లో చేరనున్నట్లు తెలిసింది. డిఇఓ పోస్టుతో పాటు నంద్యాల డిప్యూటి డిఇఓగా కూడ ఇన్‌చార్జీ బాధ్యతలు అప్పగించారు.

## ఒక్కెర వాగులో.. వ్యక్తి గల్లంతు..

: శోకసంద్రంలో నెరవాడ గ్రామం..
: ప్రభుత్వాలే కారణం అంటున్న గ్రామస్తులు..
: ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకొని ప్రభుత్వాలు..



**కల్లూరు,ఆగష్టు,2,ప్రభాతవార్త :** కల్లూరు మండలం పరిధిలోని నెరవాడ గ్రామంలో ఒక్కెర వాగు వారద వల్ల వ్యక్తి మరణించడంతో నెరవాడ గ్రామ ప్రజలు ఒక్కసారిగా ఆక్రోషంతో ఆవేదనతో బాధను వ్యక్తపరిచారు.గ్రామంలో గత వర్ష కాలంలో కూడా పలుమార్లు ఈ ఒక్కెర వాగు వలన బలైన వారు ఉన్నారు. సోమవారం రాత్రి కురిసిన వానకు నెరవాడ గ్రామానికి చెందిన ఎస్ మద్దిలేటి మరియు అతనితోపాటు నలుగురు వ్యక్తులు కలిసి కర్నూలుకు పనిమీద వెళ్ళబోతు వాగు దాటే ప్రయత్నంలో మద్దిలేటి జారిపడి వాగులో కొట్టుకుపోయి మరణించినట్లు గ్రామ ప్రజలు పేర్కోన్నారు. వర్షాకాలంలో ఒక్కెర వాగు పొంగి పోర్లినప్పుడు గ్రామ ప్రజలలో ఆరోగ్య పరిస్థితుల రిత్య అత్యవసర సేవలను వినియోగించుకోలేక ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వర్షాకాలంలో గ్రామా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోంటున్న అధికారులు మాంత్రం పట్టిపటనాట్టుగా వ్యవరించడం సోచనియమన్నారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వమైన ప్రత్యేక శ్రద్ధ చూపి మరో వ్యక్తి ఈ వాగు వల్ల బలికాకుండా బ్రిడ్జి వేసి నెరవాడ గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## చదువుతోపాటు దేశభక్తిని అలవర్చుకోవాలి

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**



**కర్నూలు, ఆగష్టు 2, ప్రభాతవార్త :** విద్యార్థులు చిన్నతనం నుండే విద్యా బుద్ధులతోపాటు, దేశభక్తిని కూడా అలవర్చుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. స్థానిక ఏ క్యాంప్ మాంటిస్సోరి స్కూల్ నందు ఆజాదిక అమృత మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగఫలంతోనే స్వాతంత్రం సిద్ధించిందన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వారందరినీ స్మరించుకోవడానికి ప్రధాని మోడీ అమృతవోత్సవాలు ఏర్పాటు చేశారన్నారు. ఇటువంటి ఉత్సవాలతో మహనీయులను స్మరించుకోవడంతోపాటు, వారి బాటలో నడవాలి అన్న స్ఫూర్తిని కూడా విద్యార్థుల్లో నింపుతుందని టీజీ అన్నారు. అనంతరం ఆయన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతూ విద్యార్థులు అందరూ స్వాతంత్ర సమరం గురించి, స్వాతంత్ర దినోత్సవం గురించి, అలాగే గణతంత్ర దినోత్సవం గురించి క్లుప్తంగా వ్యాసాలు రాయాలన్నారు. బాగా రాసిన వారికి లక్కీ డిప్ ద్వారా ఆగస్టు 15న నగదు పురస్కారాలను అందజేస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యేలు హాఫీజ్ ఖాన్, కాటసాని రాంభూపాల్ రెడ్డి, కమిషనర్ భార్గవ తేజ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.... రైతుకు తీవ్ర నష్టం

**- మండలంలో భారీ వర్షం**

**కౌతాళం, ఆగస్ట్02, ప్రభాతవార్త ;** అకాల వర్షం రైతులను నట్టేట ముంచింది. ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో నీరు పొంగిపొర్లాయి. రైతుల పంటలు, రోడ్లు దెబ్బతిన్నాయి. వివరాల్లోకి వెళితే.... మండలంలో మంగళవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి పంట పొల్లాలోకి నీరు చేరాయి. దీంతో పంటలు నీటిలో మునిగిపోయాయి. రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. కొన్ని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. పత్తి, మిరప, వరి తదితర పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు వాపోయారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు, ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.



## ప్రభుత్వ పథకాలతోనే విజయఢంకా మోగిస్తాం

**- గడప గడపలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి**



**నంద్యాల రూరల్, ఆగష్టు 2, ప్రభాతవార్త:** వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలతోనే రాబోయే ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. పొన్నాపురం గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి ప్రభుత్వం అందించే పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని గ్రామంలో చిన్న చిన్న సమస్యలుంటే అక్కడిక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరిచండం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాల ద్వారా సంతోషంగా ఉన్నామని మళ్లి వైసీపీ అధికారంలోకి వస్తుందని, రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ, వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షమే పథకాలు ఇంటివద్దకే వస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జంబులయ్య, దేశం సుధాకర్‌రెడ్డి, మదుసూధన్‌రెడ్డి, మనోహార్, మధు తదితరులు పాల్గొన్నారు.

# బనగానపల్లెలో ఎమ్మెల్యే దివంగత తనయుడి జయంతి వేడుకలు



**బనగానపల్లెరూరల్, ఆగస్టు2, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దివంగత తనయుడు కాటసాని నాగార్జున రెడ్డి 32వ పుట్టిన రోజు కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నాగార్జునరెడ్డికి ప్రత్యేకంగా నిర్మించిన ఘాట్‌లో పుట్టిన రోజు కార్యక్రమాన్ని కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి జరుపుకున్నారు. నాగార్జున రెడ్డి సమాధిని పూలతో సుందరంగా అలంకరించి చిత్రపటం వద్ద కేక్‌కట్‌చేసి నివాళులర్పించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. పలువురు ఔత్సాహికులు స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు ఆయన కుమారుడు కాటసాని ఓబుళరెడ్డిలు మాట్లాడుతూ రక్తదానం అత్యవసర సమయాలలో ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడుతుందని యువకులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబుళరెడ్డి ఆయన సతీమణి మేధాశ్రీ రెడ్డి, భూమా ప్రతిభారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ గుండం నాగేశ్వరరెడ్డి, కోవెలకుంట్ల మండల కన్వీనర్ భీంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, నందవరం శ్రీ చౌడేశ్వరిమాత ఆలయ చైర్మన్ పి.ఆర్.వెంకటేశ్వర రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ పసుపల జనార్ధన్‌రెడ్డి, కోవెలకుంట్ల ఉపసర్పంచ్ జి.సి.ఆర్. సూర్యనారాయణరెడ్డి, మార్కెట్ యార్డు డైరెక్టర్ సాధుల శివశంకర్‌రెడ్డి, వసుపల సర్పంచ్ మోహన్‌బాబు, కొత్తపేట సర్పంచ్ రమణ, 6వ వార్డు మెంబర్ కె.సురేష్, కోడూరు రామచంద్రారెడ్డి, జిల్లెల్ల శంకర్‌రెడ్డి, అంబటి రవిరెడ్డి, కొత్తపేట సుబ్బారెడ్డి, నూకల వెంకటసుబ్బయ్య, బండి బ్రహ్మానందరెడ్డి, డాక్టర్ మహమ్మద్ ఉసేన్, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, సైకిల్‌షాప్ మహబూబ్‌వలి, ప్రసాద్, నందివర్గం చంద్రశేఖర్‌రెడ్డి, నారాయణ, రామతీర్థం సర్పంచ్ సురేష్, తిమ్మాపురం అల్లె సురేష్‌రెడ్డి, టంగుటూరు హనుమంతరెడ్డి, మిట్టపల్లె కాటసాని రామకృష్ణా రెడ్డి, గోపవరం గోపాల్‌రెడ్డి, పాతపాడు చిన్నస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్



**కర్నూలు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** జిల్లా జడ్జి డాక్టర్ వి.రాధాకృష్ణ కృపా సాగర్, లోక్ అదాలత్ ( సెక్రటరీ / సినియర్ సివిల్ జడ్జి) కన్వీనర్ సిహెచ్. వి.ఎన్.శ్రీనివాస రావు లను మంగళవారం జిల్లా కోర్టు లో కర్నూలు జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆగస్టు 13వ తేదీన జరగబోయే లోక్ అదాలత్ ద్వారా అధిక సంఖ్యలో కేసులు రాజీ కుదిరేలా న్యాయ శాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో కృషి చేయాలని మాట్లాడారు. లోక్ అదాలత్ లో కాంపౌండబుల్ కేసులు, క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, న్యూసెన్స్ కేసులు, గుట్కా, శ్యాండ్ తదితర కేసులు పరిష్కారమయ్యే విధంగా, ప్రజలు కూడా ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## సిపిఎం ఆద్వర్యంలో సచివాలయం ముట్టడి

**దేవనకొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఇళ్లస్థలాల కోసం సిపిఎం ఆద్వర్యంలో సచివాలయ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు శ్రీరాములు, బజారి, రాఘవరెడ్డి, పరమేష్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 148మందికి ఇచ్చిన ఇళ్ల పట్టాలను తిరిగి ప్రస్తుతం జగనన్న కాలనీ పేరుతో ఆ పట్టాలను కొత్తవారికి ఇవ్వడం జరిగిందని దీంతో గతంలో ఇచ్చిన వారికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. గతంలో ఇళ్లపట్టాలు ఇచ్చిన వారికి న్యాయం జరిగేందుకు కలెక్టర్, ఆర్‌డిఓ, తహశీల్దార్‌ల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామన్నారు. లబ్దిదారులు, ప్రజాసంఘాల నాయకులు లక్ష్మిరెడ్డి, తిమ్మప్ప, చిన్నరాముడు, గంజళ్లయ్య, నబీరసూల్, సుంకులమ్మ, ఈశ్వరమ్మ, సూర్యవతి, రామలక్ష్మి తదితరులున్నారు.

## ఆదోని ఆర్టీఓగా శివారెడ్డి బాధ్యతల స్వీకరణ

**ఆదోనిటౌన్, ఆగస్ట్02, ప్రభాతవార్త :** ఆదోని ఆర్టీఓగా జి.వి.శివారెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని అదనంగా జిల్లాలు చేయంతో డివిజన్‌లు పెరిగాయి. ఈ మేరకు ఆదోని రెవెన్యూ డివిజన్ 17 మండలాలతో అధిక జనాభా ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదోనికి మొట్టమొదటిసారిగా ఆర్టీఓ పదవిని సమకూర్చారు. నంద్యాలలో మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచే స్తున్న శివారెడ్డి పదోన్నతులు చేపట్టి ఆదోనికి ఆర్టీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈయన 1994 బ్యాచ్‌లో అనంతపురంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. అనంతరం పుత్తూరు జిల్లాలో పదోన్నతులపై 1999లో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు. అనంతరం తాడిపత్రి తదితర ప్రాంతాల్లో పనిచేస్తూ నంద్యాలకు వచ్చారు. అక్కడి నుంచి పదోన్నతులు పొందిన ఆదోనిలోఆర్టీఓగా నియమించబడ్డారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణి కులను ఎక్కించుకోరాదన్నారు. ఆర్టీఓతో పాటు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిసిరాదీప్తి ఉన్నారు.

## కొత్త పింఛన్ల పంపిణీ.. : కార్పొరేటర్

**కల్లూరు, ఆగష్టు, 02, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని 29వ వార్డు కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం 29వ వార్డు 71,72,73,74, వార్డుల సచివాలయాల పరిధిలో కొత్తగా మంజూరైన 31 పింఛన్లను ఆయన అబ్ధిదారులకు అందజేశారు. కార్పొరేటర్ సంగాల సుధర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి చొరవ తీసుకోని అర్హులైన వారికి పంఛన్లు అందేలా చేశాడని అన్నారు. వార్డులో ప్రజా సమస్యలు పరిష్కరించేం దుకు ముందుంటామన్నారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్లు నాగమ్మ అంజనేయులు ఈశ్వర్ వెల్ఫేర్ సెక్రటరీలు రాహుల్ ఎల్లప్ప మధు నాయకులు తిరుమలేష్ గౌడ్ హుస్సేన్ అలం తదితరులు పాల్గొన్నారు.

## 'చింతలాయపల్లె అభివృద్ధికి కృషి చేస్తాం - జడ్పీచైర్మెన్"

**కొలిమిగుండ్ల, ఆగష్టు 2, ప్రభాతవార్త :** చింతలాయపల్లె గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పెర్కొన్నారు. మంగళవారం చింతలాయపల్లె గ్రామంలో సత్యసాయి జిల్లా పెనుగొండకు చెందిన సమత రూరల్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపిపి నాగవేణి, ఎంపిడిఒ సుబ్బరాజు వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, గ్రామసర్పంచ్ లక్ష్మీనారాయణ, పులి ప్రకాశ్‌రెడ్డి, సత్యాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చింతలాయపల్లె గ్రామాన్ని చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్‌గా ప్రకటించినందుకు సమత సొసైటీ వారికి వక్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మేన్ మాట్లాడుతూ చింతలాయపల్లె అంబటి శివశంకర్‌రెడ్డి కుటుంబంతో మాకుటుంబానికి ఎంతో అనుభంధం వుందని గుర్తు చేసుకున్నారు. మాకుటుంబం రాజకీయంగా ఎదగడానికి వారి సహాయ సహకారాలు మరువలేనివని జడ్పీచైర్మేన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నారాయణరెడ్డి, అంబటి చంద్రమోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి జయరామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 360 కొత్త పింఛన్లు మంజూరు

**- వైసీపీ హయాంలోనే నూతన పింఛన్లు మంజూరు సాధ్యం ; మండల నాయకులు**

**కౌతాళం, ఆగస్ట్02, ప్రభాతవార్త ;** వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే పింఛన్ల పెంపు, కొత్త పింఛన్ల మంజూరు సాధ్యమయ్యిందని వైఎస్సార్సీపీ సీనియర్ మండల నాయకులు దేశాయ్‌కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కొత్తగా మంజూరైన పింఛన్‌లను ఆయన చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కొత్తగా 360 పింఛన్లు మంజూరయ్యాయన్నారు. కౌతాళం గ్రామంలో 53 మందికి వితంతు, వృద్ధాప్య పింఛన్లు వచ్చాయన్నారు. అలాగే నదిచాగిలో 12 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరైనట్లు గ్రామ నాయకులు రామన్నగౌడ్ తెలిపారు. రామన్నగౌడ్, ఎంపీటీసీ లింగన్నగౌడ్ చేతులమీదుగా పింఛన్‌లను అందజేశారు. కౌతాళం గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ మాట్లాడుతూ గ్రామంలో ఇంకా అన్ని అర్హతలు ఉండి పింఛన్లురాని వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, వారికి పింఛన్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అనుమతులు ఉన్న ఎరువులనే విక్రయించాలి

**వెల్దుర్తి, ఆగస్టు2, ప్రభాతవార్త :** ప్రభుత్వ అనుమతులు ఉన్న ఎరువులు, పిచికారి మందులను విక్రయించాలని మండల వ్యవసాయాధికారి (ఏఓ) అక్బర్‌బాష అన్నారు. మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని మన గ్రోమోర్ కోరమాండల్, కిసాన్‌మాల్, ధరణి ఫర్టిలైజర్స్, పురుగుల మందు దుకాణాలను మంగళవారం ఏఓ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. ప్రతి రైతుకు ఈపాస్ మిషన్ ద్వార అమ్మకాలు జరపాలన్నారు. బిల్లు తప్పనిసరిగా వేసి ఇవ్వాలన్నారు. దుకాణం ముందు స్టాక్ బోర్డు, ధరల పట్టికను ఏర్పాటుచేయాలన్నారు. నాణ్యతా ప్రమాణాల నిమిత్తం పురుగుల మందుల శ్యాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపినట్లు ఏఓ తెలిపారు.

ఆర్‌బికెల ఆకస్మిక తనిఖీ..: వెల్దుర్తి పట్టణంలోని ఆర్‌బికెలు 1,2,3లను ఏఓ తనిఖీ చేసి రిజిష్టర్లు పరిశీలించారు. ఆర్‌బికె సిబ్బంది సమయపాలన పాటించి రైతులకు అందుబాటులో ఉండాలని ఏఓ వారికి సూచించారు. ఆర్‌బికెలలో అమలు అవుతున్న సేవల గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ విలసిత, రాధ, విఏఏలు ప్రమీలారెడ్డి, శైలజ, ప్రణీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు

**వెల్దుర్తి, ఆగస్టు2, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య సమర యోధుడు భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళివెంకయ్య 146వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం కార్యదర్శి రాము తోటి సిబ్బంది, ఆర్‌బికె విఏఏలతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి తనవంతు పోరాడిన పింగళివెంకయ్యను వారు స్మరించుకున్నారు. భారత జాతీయ జెండా గొప్పతనంను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం బిల్‌కలెక్టర్ మాబుహుస్సేన్, ఆర్‌బికె విఏఏ ప్రమీలారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ రామక్రిష్ణ, సిబ్బంది మాదన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6లోపు ఈకెవైసి చేసుకోవాలి

**ఆదోని రూరల్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** ఈ నెల 6వ తేదీలోపు పిఎం కిసాన్‌కు సంబంధించి ఈకెవైసి చేసుకోవాలని వ్యవసాయ అధికారి పాపిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుసోదరులు తమ దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్‌ను, మీసేవా నందు ఈకెవైసి చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రెండోరోజు కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

**ఆలూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ, జిల్లా కోకన్వీనర్ రాకేష్, జిల్లా సీనియర్ నాయకులు గూళ్యం ఉచ్చిరంగ ఆద్వర్యంలో రెండోరోజు నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నిరసన దీక్షకు ఎస్‌సి అడ్వకేట్ రంగన్న, ఇంచార్జ్ తహశీల్దార్ విజయ్‌కుమార్, ఆర్ఐ గూండాల నాయక్, విఆర్ఓ బసవనగౌడ్, విఆర్ఓ మల్లేష్‌లు వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ముత్యాల గాదిలింగ మాట్లా డుతూ శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులపై జూలై 3న హైదరాబాద్‌లో దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ ఎస్‌సి వర్గీకరణ చేస్తామని 8సం॥లు అయినప్పటికీ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు హాలహర్వి గంగాధర్, గూళ్యం ఎంపిటిసి మల్లీ, ఆలూరు సీనియర్ నాయకులు సుధాకర్, హొళగుంద గాదిలింగ, పెద్దహోతూరు అధ్యక్షులు నరసప్ప, ఆలూరు ప్రచార కార్యదర్శి వీరేష్, ఆలూరు అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు వీరేష్, మల్లికార్జున, రవి, రంజిత్, శివ పాల్గొన్నా న్నారు.

## నూతన పింఛన్లు పంపిణీ

**బనగానపల్లెరూరల్, ఆగస్టు2, ప్రభాతవార్త:** వివిధ గ్రామాలకు నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా బుధవారం సాయంత్రం 4గంటలకు పంపిణీ చేపట్టడం జరుగుతుందని బనగానపల్లె ఎంపిడివో ఏ.శివరామయ్య మంగళవారం తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్దిదారులు మండల పరిషత్ కార్యాలయానికి రావాలని ఎంపిడివో శివరామయ్య తెలిపారు.

## కాటసాని ఓబుళరెడ్డి దంపతుల పూజలు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు2, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమారుడు కాటసాని ఓబుళరెడ్డి ఆయన సతీమణి మేధాశ్రీరెడ్డిలు మంగళవారం పాణ్యం మండలం కొత్తురు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఓబుళరెడ్డి దంపతులు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం అర్చకులు ఓబుళరెడ్డి దంపతులకు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.

## ఏపి హైకోర్టు ఆవశ్యకత కర్నూలుకు ఎంతో ఉంది

**(మొదటి పేజీ తరువాయి)** ఆమోదిస్తుందని మంత్రి స్పష్టం చేసినట్లు తెలిపారు. కాబట్టి న్యాయవాదులుగా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ప్రకటనలే కాకుండ కార్యరూపంలో రాష్ట్ర హైకోర్టును కర్నూలుకు తరలించుటకు సమగ్ర ప్రణాళికను రూపొందించి అందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాల్సి ఉందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై శాసన రాజధాని, కార్యనిర్వహక రాజధానితో సంబంధం లేకుండా కేవలం రాష్ట్ర హైకోర్టు కర్నూలులో ఏర్పాటుకై ప్రతిపాదనలు తయారు చేసి రాష్ట్ర హైకోర్టుతో సంప్రదింపులు జరిపి ఒక నిర్ణయానికి రావాల్సి ఉందన్నారు. హైకోర్టును కర్నూలుకు మార్చాలనే ప్రతిపాదన వెనుక ఉన్న చారిత్రాత్మక వాస్తవాలను అవసరాలను నివేదిస్తూ ఒక సమగ్ర నివేదిక సమర్పిస్తూ వెంటనే సంబందిత తీర్మానాలపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి చేత నోటిఫికేషన్ జారీ చేయించాలని కోరారు. దీనివల్ల ఉమ్మడి కర్నూలు జిల్లానే కాకుండా రాయలసీమ ప్రాంతం యొక్క సమతుల్య ఆర్థిక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు. రాయలసీమ ప్రజల చిరకాల వాంచ త్వరలోనే సాకారం అవుతుందని అందరూ అశిద్దామన్నారు.

## ఫాగింగ్‌తో దోమల నివారణ..

**కోసిగి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఫాగింగ్‌తో దోమలను నివారించవచ్చని సర్పంచ్ అయ్యమ్మ, కార్యదర్శి సత్యన్నలు తెలిపారు. మంగళవారం గ్రామంలో పంచాయతీ సిబ్బందితో పొగ మిషన్‌ను వారు ప్రారంభించారు.. ఈ పొగతో దోమలు నివారణ అవుతాయని, ముఖ్యంగా మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ లాంటి ప్రాణాంతకమైన వ్యాధులకు మూల కారకాలైన దోమలు నివారణ అవుతాయని తెలిపారు.. అంతేకాక గ్రామంలోని పలు వీదుల్లో, సందుల్లో ఈ పొగను వదలడం ద్వారా ప్రజలకు ఏలాంటి ఇబ్బందికరంగా ఉండదన్నారు.. అలాగే ఇంటి ముందు మురికి కాల్వల్లో చెత్తా చెదారం వేయకుండా పరిశుభ్రత పాటించాలన్నారు.. అంతేకాక నీటిని వేడి చేసి చల్లార్చిన తరువాత తాగాలని, చేతులను నిత్యం నీటితో శుభ్రం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాణిక్యరాజు, రాజేష్, పంచాయతీ సిబ్బంది మధుసూదర్‌రావు, తాయన్న, దుబ్బఈరన్న, తదితరులు పాల్గొన్నారు..

## ఎవరు అధైర్య పడవద్దు మేము అండగా ఉంటాం -చైర్మన్

**నందికొట్కూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మారుతినగర్ కాలనీవాసులు ఎవరు అధైర్యపడవద్దని మేము అండగా ఉంటామని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి వర్షంలోనే కాలనీలో పర్యటిస్తు కాలనీవాసులకు ధైర్యం చెప్పారు. మంగళవారం తెల్లవారుజామున హఠాత్తుగా కురిసిన భారీ వర్షానికి మారుతినగర్ జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఆంధోళనకు గురిఅయ్యారు. కాలనీలోకి నీరు వచ్చిందని తెలిసిన వెంటనే చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు అక్కడికి చేరుకొని వరదనీటిని బయటికి పంపేలా అధికారులతో చర్చించారు. అలాగే ఇళ్ళలో నీరు ప్రవేశించడంతో నిత్యావసర సరుకులు పూర్తిగా తడిసిపోయాయి. సామాగ్రిసైతం నీటిలో కొట్టుకొని పోయాయని, విద్యుత్ అంతరాయంతో చీకటిలో నరకయాతన పడ్డామని కాలనీవాసులు వాపోయారు. ఉదయం కాలనీవాసులకు చైర్మన్ ఆధ్వర్యంలో అల్పాహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీమతిబేబి, తహసిల్దార్ రాజశేఖర్‌బాబు, కౌన్సిలర్లు లాల్‌వరప్రసాద్, ఆశోక్, వైకాపా నాయకులు పి.రమేష్, ఉస్మాన్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు02, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న సన్నిదిలో మంగళవారంనాడు మరోమారు ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కోట్టు సత్యనారయణ, ముఖ్యకార్యదర్శి అనిల్‌కుమార్ సింఘాల్ మరియు దేవదాయశాఖ కమీషనర్ హరిజవహర్‌లాల్ ప్రముఖులు శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్నారు. ముందుగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ ఈఓ ఎస్.లవన్న, అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. తదుపరి ప్రముఖులు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న స్వామివార్ల శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలు అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని భహుకరించారు.

## పింగళివెంకయ్యను ప్రతిఒక్కరు స్మరించుకోవాలి

**దేవనకొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** జాతీయ జెండా రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్యను ప్రతిఒక్కరు స్మరించుకోవాల్సిన భాద్యత ఉందని ఎస్ఐ ఏపి శ్రీనివాసులు అన్నారు. మంగళ వారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా అజాదిగ అమృత్ మహోత్సవంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగాల వలనే మనం అనేక ఫలాలు అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. పింగళి వెంకయ్య జాతీయ జెండా రూపకర్తగా, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన సేవలు మరువలేనివని గుర్తుచేశారు.

## 4.రేషన్ బియ్యం స్వాధీనం

**మంత్రాలయం, ఆగస్టు 2, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో అక్రమ రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్‌రాజు మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు మంత్రాలయం పట్టణానికి చెందిన మొండి హనుమంతు అనే వ్యక్తి అక్రమ రేషన్ బియ్యాన్ని విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నట్లు చెప్పారు. హనుమంతు వద్దనుండి 20 సంచుల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగ సదస్సు

**నందికొట్కూరు, ఆగస్టు 2, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పింగళి వెంకయ్య 146వ జన్మదిన సంధర్భంగా హర్ ఘర్ తిరంగ దేశభక్తి గీతాల వీడియో సదస్సును కళాశాల ప్రిన్సిపల్ డా.సునీత ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు యువతీ యువకులు భాధ్యత కలిగిన పౌరులుగా దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని, ప్రతి ఒక్కరు జాతీయత భావాలు రూపొందించడమే ఈ దేశభక్తి గీతాల వీడియోల ప్రదర్శన సంచాలకులు డాక్టర్.యం.అన్వర్‌హుశ్శేన్ అన్నారు. దేశ భవిషత్తు నేటి యువతీ యువకుల భుజస్కంధాలపై ఆధారపడి ఉందని వక్తలు తెలిపారు. వీడియో దేశభక్తి గీతాలను ఫిజిక్స్ అధ్యాపకులు డా.కరిముల్లా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఐ.క్యూ.ఎ.సి.కో-ఆర్డినేటర్ డా.షేక్‌తా జుద్దీన్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ డా.రఘుపతిరెడ్డి, చరిత్రశాఖ అధ్యక్షలు డా.చిట్టెమ్మ, రాజశేఖర్‌రెడ్డి, యం.ఎన్.రామకృష్ణుడు, కలీముల్లా, షాలిసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## భరతమాతకు చేతి అంగుళి..పింగళి..

**- ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు..**

**కోసిగి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** భారతమాత చేతికి ఉన్న ఉంగరం లాంటి వ్యక్తి పింగళి వెంకయ్య అని మేజరు గ్రామ సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ అన్నారు.. జాతీయ పతాకం రూపకర్త అయిన పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక మేజరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మేజరు కార్యదర్శి, ఇంచార్జీ ఈవోపిఆర్డీ సత్యన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న సర్పంచ్ సంజిపోగు అయ్యమ్మ మాట్లాడుతూ దేశానికి పతాకం ఉండాలనే ధ్యేయంతో, రకరకాల పతాకాల రూపకల్పన చేసి 1916లో భారతదేశానికి ఒక జాతీయ పతాకం గ్రంధాన్ని పింగళి వెలువరించారన్నారు.. దీంతో ఆయనను అప్పుడు అందరూ అంతా జెండా వెంకయ్య అని పిలువడం మొదలు పెట్టారని.. అయితే 1907లోనూ అంతకు ముందు కూడా జెండా రూపకల్పనకు ప్రయత్నాలు జరిగాయని తెలిపారు.. అనంతరం.. 1917లో హోంరూల్ ఉద్యమంలో అంతకు ముందు మేడం-కామా రూపొందించిన పతాకం ఎగుర వేశారని,.. కాగా వెంకయ్య 1917 నుంచి ప్రతి సంవత్సరం కాంగ్రెస్ సమావేశంలోనూ భారతదేశ పతాకం గురించి ప్రస్తావిస్తూ, దాని ప్రాముఖ్యతను వివరించేవారు.. 1921లో విజయవాడలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో, కాషాయ, ఆకుపచ్చ రంగులున్న జెండాను గాంధీ గారికి చూపించగా, అహింసకు, స్వచ్ఛతకు, చిహ్నమైన తెలుపు రంగు, గ్రామీణ జీవనానికి భిన్నంగా రాట్నం, చిత్రాన్ని కలపాలని గాంధీ సూచించడంతో.. ఆ ప్రకారమే వెంకయ్య త్రివర్ణ పతాకాన్ని రూపొందించి నడిగూడెం లోని స్థానిక రామాలయంలో పూజలు నిర్వహించి అదే కాంగ్రెస్ మహాసభలో సమర్పించారు.. దీంతో 1921లో విజయవాడ సమావేశంలోనే జాతీయ పతాకం ఆమోదించారని వివరించారు.. అనంతరం పింగళి వెంకయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లలర్పించారు.. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాజేష్, పంచాయతీ సిబ్బంది విజయ్‌కుమార్, గాయిత్రీదేవి, చింతమ్మ, రమణ, రామకృష్ణ, మధుసూదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు..

## ఇందిరా నగరు తాగు సమస్యకు చెక్

**కోవెలకుంట్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పట్టణంలో అతిపెద్ద కాలనీ అయిన ఇందిమ్మ కాలనీలో నీటి సమస్యకు సిబ్బంది చెక్ పెట్టారు. కోవెలకుంట్ల మేజరు పంచాయితీ పరిదిలో ఇందిరమ కాలనీలో గత మూడు రోజులుగా తాగు నీటి సమస్య తలెత్తడము గ్రామ ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి ఈఓ బాలాంజనేయులు యుద్ద ప్రతిపదికన చొరవ తీసుకుని బారీగా పగిలిని పైపులను మరమ్మత్తు చేయించడము అక్కడి తాగు నీటి సమస్యకు చెక్ పడింది.

## 1600కేజీల రేషన్ బియ్యం పట్టివేత

**దేవనకొండ, ఆగస్టు 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుండ్లకొండ క్రాస్‌రోడ్డులో సోమవారం రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని ఎస్ఐ ఏపి శ్రీనివాసులు పట్టుకున్నారు. వడ్డే లక్ష్మీదేవి డోన్ పట్టణ నివాసి అయినా ప్రస్తుతం అనంతపురం జిల్లా, అనంతపురం జిల్లా పెద్దవడు గూరు మండలం వీరన్నపల్లె గ్రామానికి చెందిన రామచంద్ర అనే ఇద్దరు ప్రభుత్వం పేదలకు అందచేస్తున్న ప్రభుత్వ బియ్యాన్ని ఏపి53ఏ టి/ 9912 అనే బొలోరొ వాహనంలో అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం తెలుసుకుని బొలోరో వాహనంలో 33తెల్లటి ప్లాస్టిక్ సూపర్‌సంచుల్లో ఉన్న 1600కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఇద్దరి వ్యక్తులపై కేసు, వాహనాన్ని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## భక్తిశ్రద్దలతో భీరప్ప స్వామి ఉత్సవం

**గోనెగండ్ల ఆగస్టు 2 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చిన్నమరివీడు గ్రామంలో శ్రీ భీరప్ప స్వామి ఉత్సవం మంగళవారం భక్తిశ్రద్దలతో పల్లకి సేవ జరిగింది. ప్రతి యేటా శ్రావణమాసంలో చవితి రోజున భీరప్ప స్వామి ఉత్సవం మూర్తిని పల్లకిలో ఆశీనులను చేసి పాదయాత్రగా తుంగభద్రకు వెళ్లి అక్కడ ప్రత్యేక పూజలు చేసి పంచమి రోజు మంగళవారం గ్రామంలోని దేవాలయంకు చేరుకున్నారు. దేవలయంలో ఆలయ పూజారి యల్లప్ప ఆధ్వర్యంలో విశేష పూజలు చేసిన అనంతరం పల్లకిలో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ఆశీనులను చేసి గ్రామ వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా గొరవయ్యాలు నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ గ్రామాల భక్తులు పాల్గొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. నూతన వధువరులు నాగదేవతలకు పాలు పోసి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు.

## గోనెగండ్లలో భారీ వర్షం

**గోనెగండ్ల ఆగస్టు 2 ప్రభాతవార్త :** గోనెగండ్ల మండలంలో భారీ వర్షం కురవడంతో మండల పరిధిలోని గంజహళ్ళి మల్లెల వంక భారీ వరద నీరుతో ప్రవాహించింది. ప్రధాన రాహదారిపై వరద నీరు ప్రవాహించడం వల్ల గోనెగండ్ల నుంచి బైలుప్పల గ్రామాలకు రాక పోకలు నిల్చిపోయ్యాయి. అగ్రహారం సమీపంలో ఉన్న వంక వరద నీటితో ప్రవాహించడంతో ఎమ్మిగనూరు నుంచి అగ్రహారం, ములుగుందం, కారుమంచి, పత్తికొండ గ్రామాలకు రాక పోకలు నిల్చిపోయింది. గోనెగండ్ల తో పాటు అన్ని గ్రామాలలో భారీ వర్షం కురిసిందని అధికారులు తెలిపారు. మల్లెల వంక నుంచి భారీ వరద నీరు గాజులదిన్నె ప్రాజెక్టుకు చేరుతుంది. పంట పొలలో నీరు భారీ నిలిచి పోయింది.

## ఉప్పొంగుతున్న హగరి (వేదావతి)నది

**హొళగుంద, ఆగస్టు 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మార్లమడికి గ్రామం వద్ద ఉన్న హగరి వేదావతి నది మంగళవారం వరదనీటితో ఉధృతంగా పొంగిపొర్లు తుంది. కర్ణాటక రాష్ట్రంలోని ఎగువ ప్రాంతాల్లో వారంరోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వేదావతి నదికి వరదనీరు వచ్చి చేరడంతో ఉప్పొంగి పొర్లుతోంది.



## 18నుండి గుంటూరు-తిరుపతి రైలు సర్వీసు

**కోవెలకుంట్ల, ఆగస్టు 2, ప్రభాతవార్త :** కలియుగ దైవమైన అదిదేవుడికి భక్తుల సంఖ్య నానాటికి పెరుగు తుండటముతో రద్దీని తట్టుకునేందుకు అలాగే దేవుని దర్శణము ఇబ్బందులు తొలగించడానికి దక్షిణమద్య రైల్వే గుంటూరునుండి తిరుపతికి రైలు సర్వీసు ప్రారంబిస్తున్నట్లు ప్రకటించింది. ఈసర్వీసు ఈనెల 18వ తేది నుండి లాంచనంగా ప్రారంభము కానుంది. 18వ తేది ఉదయం 4గ ంటలకు గుంటూరులో బయలు దేరి 19 తేది తెల్లవారు జామున 4.30నిమిసాలకు తిరుపతి చేరుకుంటుందిన రైల్వే శాఖ ప్రకటించింది. తిరిగి అక్కడి నుండి బయలు దేరి మరుసటి రోజు ఉదయానికి గుంటూరు చేరుకుంటుందని ప్రకటించారు. ఈ సర్వీసు గుంటూరు నరసరావుపేట, వినుకొండ, మార్కాపురముగిద్దలూరు నంద్యాల బనగానపల్లె కోవెలకుంట్ల సంజామల, నొస్సం, జమ్మలమడు, ప్రొద్దుటూరు ఎర్రగుంట్ల కడప మీదుగా తిరుపతి చేరుకుంటుందని అదికారులు చెప్పారు. దీనితో ఎంతో కాలంగా వ్యయ ప్రయాసలు పడుతు అదిదేవుని చెంతకు చేరుతున్న భక్తులకు సులువైన మార్గము లబించడము దక్షిన మద్య రైల్వే అదికారులు భక్తులు కృజ్ఞతలు చెప్పారు.

## సస్యరక్షణ పద్దతులను పాటించాలి

**ప్యాపిలి ఆగస్టు2 ప్రభాతవార్త:** ఉద్యానవన పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ పద్దతులను పాటించాలని డోన్ డివిజన్ ఉద్యానవనశాఖ అధికారిణి కళ్యాణి కోరారు. మండల పరిధిలోని చంద్రపల్లె గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో మంగళవారం అరటితోటలో వచ్చే సిగటోకు ఆకుమచ్చ తెగులు లక్షణాలు, నివారణ చర్యలపై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరటితోటల పెంపకంలో సోకే ఆకుమచ్చ తెగులు లక్షణాలు, నివారణ చర్యలు, తెగులుకు అనుకూలించే వాతావరణ పరిస్థితులు, సమగ్ర సస్యనివారణ పద్దతులపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పండ్ల, కూరగాయల పంటల సాగులో సిబ్బంది అందించే సలహాలు, సూచనలను రైతులు పాటించి అధిక దిగుబడిని సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఏ వినీత్‌కుమార్, సురేంద్ర, గ్రామ వ్యవసాయ సలహామండలి చైర్మన్ సి.యాగంటిరెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ సాధించడమే అంతిమ లక్ష్యం

**ప్యాపిలి ఆగస్టు2 ప్రభాతవార్త:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధతను సాధించడమే అంతిమ లక్ష్యమని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆర్.సుందరం, ఆవుల నాగరాజులు అన్నారు. స్థానిక తాహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలని కోరుతూ నిరసనదీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో రాజకీయ పక్షాలు మాదిగలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారని పేర్కొన్నారు. బిజెపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు అయినప్పటికి వర్గీకరణ చేయకుండ కాలయాపన చేయడం దారుణమని ఖండించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లుకు చట్టబద్దత కల్పించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంఒల ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవుల రామక్రిష్ణ, లక్ష్మయ్య, సుంకన్న, నాగేశ్వరరావు, మధు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పింఛన్లు పంపిణీ

**తుగ్గలి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని జడ్పిటీసీ సభ్యుడు పులికొండ నాయక్, మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, జొన్నగిరి వైసీపి నాయకుడు, విద్యా కమిటీ చైర్మన్ గుంత రఘు, వైస్ ఎంపిపి ఎర్ర నాగప్పలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని జి ఎర్రగుడి, జొన్నగిరి గ్రామాల్లోని సచివాలయాల వద్ద అర్హులైన నూతన పించన్‌దారులకు కొత్త పించన్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన ప్రతి మాట రాష్ట్ర ముఖ్యమంత్రి నెరవేర్చడం జరిగిందన్నారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని ఆయన కొనియాడారు. అనంతరం జి ఎ ర్రగుడిలో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జి ఎర్రగు డిలో మాజీ జెడ్పిటీసి నారాయణ నాయక్, జి ఎర్రగుడి సీసీ తాండ, రాంపురం సర్పంచులు వరలక్ష్మి, బనావత్ లక్ష్మి. కమల్ భాష.రాంపురం ఎంపీటీసి సభ్యురాలు వనమాల, పుష్పావతి, వైసిపి నాయకులు ఓబులేసు, గోవిందరాజులు స్వామి, నాయక్, రాముసాయక్, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్ సూర్యతేజ. జొన్నగిరిలో సర్పంచ్ ఓబులేసు, పంచాయితీ సెక్రెటరీ నారాయణస్వామి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఉమాదేవిలతో పాటు మరికొంతమంది సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్‌లో జాతీయ జెండావిష్కరణ

**వెలుగోడు, ఆగష్టు 2, ప్రభాతవార్త:** వెలుగోడు పోలీసు స్టేషన్‌లో మంగళవారం పింగళి వెంకయ్య 146వ జయంతి సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే గ్రంధాలయంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. పలువురు వక్తలు పింగళి వెంకయ్య జీవిత విశేషాలను వివరించారు.

## ఎమ్మెల్సీ చల్లాను కలిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్ధి

**అవుకు, ఆగస్టు2, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలోని చల్లా భవన్‌లో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డిని మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థితో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందుతున్నాయని తెలిపారు. ఆయన బాటలోనే ప్రతిఒక్క ప్రజాప్రతినిధి నడుస్తున్నారని తెలియజేశారు. ముఖ్యమంత్రి ఎంతో నమ్మకంతోనే రవీంద్రారెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారని తెలియజేశారు. ముఖ్యమంత్రి నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ఈ అవకాశాన్ని రవీంద్రారెడ్డి సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. నియోజకవర్గం నుండి తమ వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రవీం ద్రారెడ్డి వెంట శ్రీనివాసులు, శంకర్‌రెడ్డిలు ఉన్నారు.

## ఘనంగా పింగలి వెంకటయ్య జయంతి వేడుకలు

**కోవెలకుంట్ల,అగస్టు 2,ప్రభాతవార్త :** మన జాతీయ జెండా రూపకర్త అయిన పింగలి వెంకటయ్య జన్మదిన వేడుకలు కోవెలకుంట్ల పట్టణంలో అన్ని కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు.మన దేశం సర్వమత సమ్మేళమునకు చిహ్నానము కాబట్టి అన్ని మతాలకు గుర్తుగా నాడు పింగలి వెంకటయ్య మన జాతీయ జెండాను రూపకల్పన చేశారు. అగస్టు 2న అయన జన్మ దినము కావడముతో కేంద్ర ప్రభుత్వ అదేశాల మేరకు దేశ వ్యాప్తంగా అయన జన్మదినము ఘనంగా నిర్వహించారు.అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలోని వెలుగు కార్యాలయలం ఎపియం గురుస్వామి నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించారు. అలాగే దొర్నిపాడు మండలంలోని వెలుగు అఫీసులో ఎపియం బాబు నేతృత్వంలో,అలాగే సంజామల వెలుగు కార్యాలయంంలో ఎపియం బాబు అద్వర్యంలో ఈవేడుకలు నిర్వహించారు. ఈకార య్రక్రమంలో వెలుగు సిబ్బంది ఐక్య సంఘం లీడర్లు, పాల్గొన్నారు.

### తెలంగాణ మద్యం అమ్ముతూ మరియు మట్కా ఆడుతూ

## పోలీసులకు పట్టుబడ్డ నిందితులు

**కర్నూలుక్రైం,ఆగస్టు2,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్ధ కౌశల్ ఆదేశాల మేరకు కర్నూలు డీఎస్పీ కె.వి.మహేష్,నాల్గవ పట్టణ సీఐ పి.శంకరయ్యల ఆధ్వర్యంలో ఎస్ఐ జి.పెద్దయ్యనాయుడు,సిబ్బంది దాడులు చేసి మట్కా,మద్యం విక్రయిస్తున్న నిందితులను అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కర్నూలు నందు అమాయక ప్రజలకు మట్కా పేరుతో అధిక లాభం వస్తుందని మరియు తెలంగాణ రాష్ట్రం మద్యాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా కొనుగోలుచేసి అధిక ధరలకు అమ్ముకుంటున్న కల్లూరు మండలం,నాయకల్లు గ్రామానికి చెందిన మంగలి జయరాముడు,కల్లూరు మండలం లక్ష్మిపురం గ్రామానికి చెందిన పేరపోగు ఏసేబు,కల్లూరు మండలం పుసులూరు గ్రామానికి చెందిన నల్లబోతుల గురుస్వామి,గోనెగండ్ల మండలం హెచ్ కైరవాడి గ్రామానికి చెందిన వడ్డె వన్నూరప్ప,కల్లూరు మండలం నాయకల్లు గ్రామానికి చెందిన బోయ నాగభూషణం,తుగ్గలి మండలం ఎర్రగుడి గ్రామానికి చెందిన లక్కి వెంకటేశ్వరరెడ్డి,కల్లూరు మండలం నాయకల్లు గ్రామానికి చెందిన లోకేశ్వర ఆచారి,కర్నూలు పట్టణం మమతనగర్‌కు చెందిన మేకల మోహన్‌లు మంగళవారం ఉదయం గుత్తి పెట్రోల్‌బంకు వద్ద మద్యం అమ్ముతుండగా అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.85వేలు నగదు,26మట్కా చీటీలు,పెన్నులు,64 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని అరెస్ట్‌చేసినట్లు డీఎస్పీ తెలిపారు.ఇందులో మట్కా ఆర్గనైజర్ ఏ1 ముద్దాయి పరారీలో ఉన్నట్లు అతన్ని కూడా త్వరలోనే అరెస్ట్‌చేస్తామని డీఎస్పీ తెలిపారు.

### కర్నూలు జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన

## ఎంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థాన ఛైర్మన్

**కర్నూలురూరల్,ఆగస్టు2,ప్రభాతవార్త:** వెంకాయపల్లె ఎల్లమ్మ దేవస్థానం ఛైర్మన్ బేతం కృష్ణుడు కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్ధ కౌశల్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి వెంకాయపల్లె ఎల్లమ్మ దర్శనానికి విచ్చేయాలని ఆయనను సాదరంగా ఆహ్వానించారు.

## సచివాలయంలోని తనిఖీచేసిన ఇఓఆర్డీ

**నంద్యాల రూరల్, ఆగష్టు 2, ప్రభాతవార్తః** మండలంలోని చాబోలు గ్రామంలోని సచివాలయంలో పలురికార్డులను అకస్మికంగా ఇఓఆర్డీ మహీందర్‌రెడ్డి మంగళవారం తనిఖీచేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయ పాలన పాటించి ప్రభుత్వం అందించే సంక్షేమ పతకాలు ప్రజలక అందేలా ఉండాలని అదేశించారు. అలాగే గ్రామంలోని పలువీధుల వెంట తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురికినీరు నిల్వ ఉన్నచోట వేస్టఅయిల్, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అదేశించారు. సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా రిజిష్టర్‌లో సతకం చేయాలన్నారు. ఈయన వెంట పంచాయితీ కార్యదర్శి నరేంద్ర తదితరులున్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఇఓఆర్డీఓ

ఘనంగా పింగలి వెంకటయ్య జయంతి వేడుకలు: మండలంలోని కానాల గ్రామ పంచాయితీ సచివాలయంలో పింగలి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పింగలి వెంకయ్య చిత్రపటానికి జిల్లా పంచాయితీ అధికారి శ్రీనివాసులు, డిఎల్‌డిఓ భాస్కర్, డిపిఓ శ్రీనివాసులు, డివిజన్ పంచాయితీ అధికారి రాంబాబు, మండల విస్తరణాధికారి మహీందర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. పింగలి వెంకటయ్య, జాతీయ పథకాన్ని తయారుచేసి గోప్పమహానియడుడు అని వారు కోరారు.

## నది జలాలలో గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

**నందవరం, ఆగష్టు 2, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన నందవరంలో మంగళవారం శ్రావణమాసం సందర్భంగా మొదటి మంగళవారం ఉదయం శ్రీశ్రీమాత బంగారమ్మ అవ్వవారికి కుంకుమార్చన, ఆకుపూజ వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని గ్రామపెద్దలు తెలిపారు. అనంతరం గ్రామంలోని శ్రీమాతా దేవమ్మ, శ్రీసీతారామస్వామి దేవాయం, శ్రీబీరప్ప స్వామి దేవాలయం, శ్రీకేశవ అంజనేయస్వామి దేవాలయం, శ్రీచింతల మునిస్వామి దేవాలయం నుండి తుంగభద్ర నదికి పాదయాత్రగా భక్తిశ్రద్దలతో భజనతో నదికి చేరుకొని గంగాదేవికి పూజ నిర్వహించి, నదిజలాలను తెచ్చి గ్రామంలో ప్రతి దేవాలయంలో విగ్రహామూర్తులకు గంగాభిషేకం నిర్వహిస్తామన్నారు. ఇలా చేయడం వల్ల సంవత ్సరం సకాలంలో వర్షాలు పడి రైతులు సుఖసంతోషాలతో ఉంటారని పూర్వికుల అచారం. ఈకార్యక్రమంలో శ్రీమాతా బంగారమ్మ దేవాలయం పెద్దలు, భక్తాదులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉరుకుంద ఈరన్నస్వామివారి హుండీ లెక్కింపు

**కౌతాళం, అగస్ట్02, ప్రభాతవార్త ;** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ ఈఓ వాణి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో రూ.25,25,023 నగదు, సిల్వర్ 6కేజీల 400 గ్రా., బంగారం 2 గ్రాముల 500 మి.గ్రా. వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వినియోగిస్తామని ఈఓ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి, ఆదోని దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, దేవస్థాన సిబ్బంది, సేవకులు పాల్గొన్నారు.

## కళార్చానలో చక్కటి చేతిరాత పోటీలు

### - చేతిరాతతో జీవితాల్లో ఉన్నతస్థాయి

**నంద్యాల, ఆగష్టు 2, ప్రభాతవార్తః** దేశస్వాతంత్ర దినోత ్స వేడుకలను పురస్కరించుకొని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా మంగళవారం కళారాధన సాంస్కృతిక సంస్థ అధ్వర్యంలో నంద్యాల ఐఎంఎ, లయన్స్‌క్లబ్, రోటరీక్లబ్ సంయుక్త సహకారంతో పోటీలను నిర్వహించినట్లు కళారాధన ప్రధాన కార్యదర్శి డా.రవికృష్ణ, నిర్వాహక కార్యదర్శి ప్రసాద్, శ్రీకాంత్, కశెట్టి చంద్రశేఖర్, కూర ప్రసాద్, కోశాధికారి కత్తి రంగనాథ్‌లు పేర్కొన్నారు. 20వ మాతృభూమికి కళార్చన పోటీలలో చక్కటి చేతిరాత పోటీలు నిర్వహించారు. సబ్‌జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో మాతృభాషతో పాటు తెలుగు, ఇంగ్లీషు, హిందీ బాషల్లో పోటీలు నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ చక్కటి చేతిరాత వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని, బుధవారం స్పాట్ డ్రాయింగ్, స్పాట్ ఎలక్యూషన్, ఆంగ్లరైమ్స్ పద్యపఠనం, కవితాగానం పోటీలు ఉంటాయన్నారు. 4వ తేది 7వ తరగతిలోపు పాఠశాల విద్యార్థులక క్విజ్‌పోటీలు నిర్వహిస్తామన్నారు. పట్టణంలోని పాఠశాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన మహానుభావులు పింగళి వెంకయ్య-ఏపీఎం

**కొత్తపల్లె,ఆగస్టు2,ప్రభాతవార్త:** స్థానిక ఏపీఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన పింగళి వెంకయ్య 114వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం పుల్లయ్య ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య 114 జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.జాతీయ జెండా విశేషం గురించి మహిళ సమాఖ్య సభ్యులకు వివరించారు.అలాగే పింగళి వెంకయ్య సేవలను ఆయన కొనియాడారు.ఈయనతోపాటు వెలుగు సీసీ,సిబ్బంది పాల్గొన్నారు.

## భూమా చొరవతో మరుగుజ్జుకు పెన్షన్ మంజూరు

**నంద్యాల, ఆగష్టు 2, ప్రభాతవార్తః** విధి వెంటాడి పుట్టుకతో మరుగుజ్జుగా జీవనం సాగిస్తున్న పట్టణంలోని వైయస్ఆర్ నగరవాసి షెక్ అబ్దుల్ గత కొన్ని సంవత ్సరాలుగా పెన్షన్ కోసం అధికారుల వెంట కాళ్ళరిగేలా తిరిగి తిరిగి విసిగిపోయారు. తనకు ఇక ఫించన్ రాదని చివరి ప్రయత్నంగా ఓమారు ప్రతిపక్ష నేత మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డిని కలిసి తనగోడును వెల్లబోసుకున్నారు. గత డిసెంబర్‌లో మాజీ భూమా అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఓటిఎస్ రద్దుకు నిరసనగా అందోళన కార్యక్రమం చేపట్టారు. ఆ సమయంలో అబ్దుల్ తనగోడును భూమా బ్రహ్మానందరెడ్డికి విన్నవించుకున్నారు. ఆ ప్రాంత టిడిపి నాయకులు మరాటి సూరి సహకారంతో భూమాను కలిసి తన సమస్యను అందోళన రూపంలో చెప్పుకున్నారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే అప్పటి కమిషనర్‌తో స్వయంగా మాట్లాడారు. అబ్దుల్‌కు ఫించన్ సంబంధించిన అన్ని రకాల పత్రాలు సంబంధిత అధికారులకు సమర్పించారు. దీంతో ఎట్టకెలకు ఆగష్టునెల ఫించన్ లిస్టులో అబ్దుల్ పేరు వచ్చింది. అబ్దుల్ సంతోషంతో పొంగిపోయారు. తనకు సహాయం చేసిన భూమాను కలిసి కృజ్ఞతలు తెలిపారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలకు మేలుచేయాలనే తపన ఉన్న ఏ నాయకుడైనా సమస్యను పరిష్కరిస్తారని అబ్దుల్ పేర్కొన్నారు. టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగేంద్రుడికి ప్రణమిల్లి - భక్తిశ్రద్ధలతో నాగులచవితి పూజలు

**ఓర్వకల్లు,ఆగష్టు 2, ప్రభాతవార్తః** నాగులచవితి పర్వదినాన్ని పురష్కరించుకొని మండలంలో వుశేనాపురం, ఓర్వకల్లు, సోమయాజులపల్లె, కొంతలపాడు, నన్నూరు, తదితర గ్రామాల్లో భక్తులు మంగళవారం నాగులచవితిని భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. మహిళలు ఉదయాన్నే లేచి స్నానాలు అచరించి పిండివంటలు తయారుచేసి పుట్టవద్దకు వెళ్లి నువ్వుల పిండి పెసరబెడలు, కొబ్బెర బెల్లం పుట్టవద్ద చీర ఉంచి, కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. నూతన దంపతులు పుట్టకు వెళ్లి పాలుపోసి కోరిన కోర్కెలు తీర్చాలని తమకుటుంబాలను చల్లాగా చూడాలని నాగదేవున్ని వేడుకున్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో పింగళి వెంకయ్య జయంతి

**నంద్యాల విద్య, ఆగష్టు 2, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలో పింగళి వెంకయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, సిబ్బంది, కమిషనర్ పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. 146వ జయంతి వేడుకల సందర్భంగా కమిషనర్ రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆగష్టు 1 నుంచి అన్ని గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ప్రతిఇంటింటా మువ్వన్నెల జెండా ఎగురవేసేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలిన పేర్కొన్నారు. 15వ తేది వరకు ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు. దేశభక్తిపై ప్రత్యేక ప్రదర్శనలు ఊరేగింపులు, చిత్రలేఖనం, చర్చా, వకృత్వపు పోటీలు నిర్వహించాలన్నారు. దేశభక్తిపై సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాతీయజెండాతో సెల్ఫికార్యక్రమాన్ని ప్రతిఒక్కరు చేపట్టాలని సూచించారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల త్యాగాలను, చరిత్రను మరువరాదన్నారు. నేటి యువతకు స్వాతంత్ర్య ఉద్యమకారుల చరిత్రను తెలపాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, డిఇ, సిబ్బంది పాల్గొన్నారు.

## మువ్వెన్నల పతాక రూపశిల్పి పింగళి

**బండిఆత్మకూరు, ఆగష్టు 2, ప్రభాతవార్తః** బండిఆత్మకూరు మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయల్లో మువ్వెన్నల రూపశిల్పి పింగళి వెంకయ్య 146వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్నపల్లె సచివాలయంలో సర్పంచ్ షెక్ షబ్బీర్ అధ్వర్యంలో, బండిఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ టి బాబు అధ్వర్యంలో బండిఆత్మకూరు సచివాలయ-1ఎంపిడిఓ సిహెచ్ వాసుదేవగుప్తా అధ్వర్యంలో, వెలుగు సమాఖ్య కార్యాలయంలో సిసి వెంకటసుబ్బయ్య అధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహిచడం జరిగింది.

## జిల్లా ప్రజలందరు దేశభక్తి పెంపొందిచుకోవాలి



**నంద్యాల, ఆగష్టు 2, ప్రభాతవార్తః** అజాదికా అమృత్ మహోత్సవాలను పురష్కరించుకొని హార్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని పురష్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. డిఆర్వో పుల్లయ్యలు పాల్గొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌కార్యాలయంలో జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య, తెలుగునాటక రంగ ప్రముఖులు బళ్లారి రాఘవల జయింతి వేడుకలను పురష్కరించుకొని వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈసందర్భంగా జేసి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్దించి 75 సంవత ్సరాలు పూర్తిచేసుకున్నామని ఈనాటి యువతతో పాటు అందరు కూడ దేశభక్తి పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ జెండా రూపకర్త స్వర్గీయ పింగళి వెంకయ్య 146వ జయంతి, బళ్లారి రాఘవ 142వ జయంతి వేడుకలు నిర్వహించారు. వీరు గొప్ప కీర్తి ప్రతిష్టలు, పోరాట ప్రతిమలను వారు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న మహనీయుల త్యాగాలను చరిత్రను ఇప్పటికి మరువరాదన్నారు. ఇలాంటి దేశనాయకులను ప్రతిఒక్కరం గుర్తించుకోవాలన్నారు. మనదేశానికి ప్రత్యేక జాతీయజెండా ఉండాలని వాదించి గాంధీజీ కోరిక మేరకు త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య ఆంధ్రులు కావడం మనందరికి ఎంతో గర్వకాణం అన్నారు. రంగస్థల నటుడిగా బళ్లారి రాఘవ అనేక దేశప్రతిష్టలను సంపాదించుకున్నారన్నారు. వారి అడుగుజాడల్లో మనమందరం నడవాలని కోరారు. ఈవేడుకల్లో ఆత్మకూరు ఆర్డీఓ దాసు, కలెక్టరేట్‌లో ఎఓ కెవి శ్రీనివాసులు, డిఎస్ఓ అచార్యులు, పర్యాటకశాఖ అధికారి గోపాల్, ఎగ్జిక్యూటివ్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పంటలను ఎంచుకుని అధిక లాభాలు పొందండి

**దేవనకొండ,ఆగస్టు 2,ప్రభాతవార్త :** రైతులు ఉద్యానవన పంటలను ఎంచుకుని అధిక లాభాలు పొందాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామ పరిధిలో గల ఉద్యాన పంటలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు,పత్తికొండ డివిజన్ ఉద్యాన శాఖ అధికారి హరేంద్ర,ఉద్యాన ఇంజనీరు రంజిత్‌కుమార్ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక లాభాలు పొందే ఉద్యానవన పంటలను ప్రతిరైతు సాగు చేసి ఆర్థికంగా ఎదగాలన్నారు. రైతులకు ఉద్యానవన పంటలపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు శివలింగం,వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,రైతులు చింతమధుసూదన్,రవికుమార్,చాకలి లక్ష్మన్న,తిప్పన్న,గ్రామరైతులు పాల్గొన్నారు.

### 'బిజెపికి వచ్చే ఎన్నికల్లో

## బుద్ది చెబుతాం - ఇరికమాను'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 2, ప్రభాతవార్త :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ చేపట్టక పోతే, వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు తో బుద్ధి చెబుతామని ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు, మహజన సోషలిస్టు పార్టీ మండల ఇంచార్జి ఇరికమాను నాగేశ్వరావు హెచ్చరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీస్ చేపట్టిన దీక్షలు మంగళవారం 10వ రోజుకు చేరిన సందర్భంగా మండలంలోని పెట్నికోట గ్రామానికి చెందిన ఎమ్మార్పీస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు సాంబశివుడు, పెట్నికోట నుండి వంద మందికి పైగా కార్యకర్తలు ర్యాలీగా వచ్చి రిలే నిరాహార దీక్షల్లో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పార్టీ బనగానపల్లె ఇంచార్జి పెద్దమునెయ్య, ఎర్రన్న, రామక్రిష్ణ, పెట్నికోట సీనియర్ నాయకులు తుడుం చిన్నమద్దిలేటి, కొమ్ము కంబగిరి, కుళ్లాయప్ప,మారెన్న, పుల్లయ్య, రామయ్య, శేఖర్ వెంకటరాముడు, మద్దిలేటి, నాగసంజీవ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## మూతపడ్డ బిసి బాలుర వసతి గృహాలను తెరవాలి

**కోడుమూరు, ఆగష్టు 2, ప్రభాతవార్త :** కోడుమూరులో మూతపడ్డ రెండు బిసి బాలుర వసతి గృహాలను ( హైస్కూల్ విద్యార్థుల వసతిగృహం, కళాశాల విద్యార్థుల వసతి గృహం ) వెంటనే తెరవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి ప్రభుత్వాన్ని కోరారు.వసతి గృహాల సదుపాయం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు రావడానికి నానా కష్టాలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వసతి గృహాలు లేకపోవడంతో చదువుకోవడానికి ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాల నుంచి రావడానికి విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారన్నారు.సొంత భవనాలు లేవన్న కారణంతో వసతి గృహాలను మూసేయ్యడం చాలా దారుణమనిఆయన విచారం వ్యక్తం చేశారు.విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మూతపడ్డబిసి బాలుర వసతి గృహాలను వెంటనే తెరిపించాలని రంగస్వామి కోరారు. తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏఐఎస్ఎఫ్ నాయకులు తహశీల్దారు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మృదులకు అందజేశారు.

### ప్రభుత్వ హాస్టల్స్‌ను విజిలెన్స్

## అధికారులు విజిట్ చేయాలి

**ఆదోని,ఆగష్టు 2,ప్రభాతవార్త :** ఆదోని డివిజన్‌లో ఉన్నటువంటి ప్రభుత్వ హాస్టల్స్‌ను విజిలెన్స్ అధికారులు ఒకసారైనా విజిట్ చేయాలని డిఎస్ఎఫ్(డెమొక్రటిక్ స్టుడెంట్ ఫెడరేషన్)రాష్ట్ర నాయకులు మల్లికార్జున అన్నారు. మంగళవారం డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ట్స్ కళాశాలలో విలేకర్ల సమావేశంలో డిఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లికార్జున మాట్లాడుతూ ఆదోని డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఎస్‌సి,బీసి,కెజిబి,ఇంటిగ్రేట్,హాస్టల్స్‌ను విజిలెన్స్ అధికారులు విజిట్ చేయాలన్నారు. ప్రభుత్వ హాస్టల్స్‌లో అనేక కరాలుగా అవకతవకలు జరుగుతున్నాయని ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోవడం వల్ల స్థానికంగా ఉండే వార్డెన్‌లు కొంతమంది అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఉంటున్నారని మండిపడ్డారు. విజిలెన్స్ అధికారులు ఒక్కసారైనా ఆదోని డివిజన్లో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ హాస్టల్స్‌ను సర్వే చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (డిఎస్ఎఫ్) విధ్యార్థి సంఘంగా కోరుతున్నామన్నారు. అది కాకుండగ ప్రభుత్వ హాస్టల్స్‌లో మాన్యువల్ అటెండెన్స్ ఉండటంవల్ల విధ్యార్థులు లేకున్నా కూడా విద్యార్థుల హాజరు శాతం వేసుకొని బిల్లులు చేసుకుంటున్న పరిస్థితి ఏర ్పడిందన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని హాస్టల్ విద్యార్థులకు ఆన్‌లైన్ బయోమెట్రిక్ ఇంప్లిమెంట్ చేయాలని హాస్టల్స్‌లో ఉండే సమస్యలు పరిష్కారం కాకపోతే రానున్న రోజుల్లో డెమొక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఉదయ్,జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం,ఉదయ్ నాయకులు బాలు,చిన్న మారతి,వంశీ, నరసింహ,ప్రభాకర్,హరి తదితరులు పాల్గొన్నారు.

## మార్గమధ్యలో ఫెయిల్యూర్ అయిన ఆర్టీసీ బస్సు

### - ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

**ఆదోనిలీగల్, ఆగస్ట్02, ప్రభాతవార్త ;** ఆదోని ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు(ఏపీ21జెడ్ 0150) మంగళవారం మార్గమధ్యలో ఫెయిల్యూర్ అయ్యింది. ఈ బస్సు ఆదోని టూ తుంగభద్ర సర్వీసు. రాత్రి తుంగభద్రలో ఉండి ఉదయం ఆదోనికి వస్తుండగా బస్సు చెడిపోయింది. ప్రయాణికులు ఎలాంటి ప్రమాదం జరగలేదు. డ్రైవర్ సమయానికి అప్రమత్తం కావడంతో ఘోర ప్రమాదం తప్పింది. ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ బస్సు పాతది, కాలం చెల్లిన బస్సు కావడంతో బస్సు నిలిచిపోయింది. అధికారులు ఇలాంటి బస్సులు తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పత్తి సాగు పై అవగాహన సదస్సు

**పత్తి సాగు పై పొలం బడి కార్యక్రమం నిర్వహిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు,సిబ్బంది**

కొత్తపల్లె,ఆగస్టు2,ప్రభాతవార్త: పత్తిపంట వేసే రైతులు అధిక దిగుబడులు పొందేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆత్మకూరు ఏడీఏ ఆంజనేయులు అన్నారు.మంగళవారం పెద్దగుమ్మడాపురం గ్రామంలో పత్తిపంట పై పొలంబడి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తివేసే రైతులు వ్యవసాయశాఖ అధికారుల సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు రావడానికి దోహదపడతాయని ఆయన సూచించారు.అలాగే ఒకసారి పిచికారి చేసిన మందును మళ్లీ మళ్లీ పిచికారి చేయకూడదని పిచికారి చేస్తే దిగుబడి తగ్గుతుందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహేష్,సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## టీవీ9 నగర్‌లో గడప గడపకు మన ప్రభుత్వం

**కర్నూలురూరల్,ఆగస్టు2,ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని బి తాండ్రపాడు గ్రామ పంచాయతీ పరిధిలో టీవీ9 నగర్ నందు 38వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.జగనన్న ప్రభుత్వం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్న టీవీ9 కాలనీ ప్రజలు కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌కు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టీవీ9 నగర్‌లో ప్రతి ఇంటికి వెళ్లి ఈ మూడు సంవత్సరాల కాలంలో జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి అందాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.టీవీ9 నగర్‌లో ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి లబ్దిదారులతో మాట్లాడి వాళ్లకు ప్రభుత్వం నుండి అందిన నగదును వారి ఖాతాల్లో జమ చేయబడ్డాయని తెలిపారు.అదే విధంగా ఆయన స్కూల్ విద్యార్థులను,వృద్ధులను,వికలాంగులను అందరిని పలకరిస్తూ విద్యార్థులకు అమ్మఒడి పథకం,వృద్ధులకు పింఛన్ సమయానికి అందుతున్నాయా లేదా వారిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల ఎంపిడివో అదయ్య,కర్నూలు మండల ఈవోఆర్‌డీ నాగేశ్వరరెడ్డి,కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు,కర్నూలు మండల జెడ్పీటీసీ ప్రసన్న కుమార్,ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్,బి తాండ్రపాడు మాజీ ఎంపిటిసి చిన్న లక్ష్మన్న,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,స్థానిక వైసీపీ నాయకులు,మండలస్థాయి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నందిశ్వరస్వామివారి విశేష పూజ

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు02,ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది.ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది.ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి,పంటలు బాగా పండాలని,పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు,వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది.అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది.ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## చెట్నహాళ్ళి విహెచ్‌ఏను విచారించిన అధికారులు(వార్త ప్రభావం)

### :-ఇటువంటి సంఘటన పునరావృతం కాకూడదంటూ హెచ్చరిక

**మంత్రాలయం,ఆగస్టు 2,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో విహెచ్‌ఏగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణను వ్యవసాయశాఖ అధికారులు మంగళవారం విచారణ చేశారు.రైతుభరోసా కేంద్రాల్లో అధిక ధరలకు ఎరువుల విక్రయం అంటూ ప్రభాతవార్తలో సోమవారం ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే.ఇందులో భాగంగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యవసాయశాఖ అధికారి గణేష్,ఏఈఓ నరసింహుడు,వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి ఆధ్వర్యంలో ఈ విచారణ చేపట్టారు.గ్రామంలోని రైతులను పిలిపించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా అందించే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆదేశించారు.మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఎరువుల రికార్డులను పరిశీలించారు.వీరివెంట గ్రామ సర్పంచ్ బెస్త ఆంజనేయులు,ఉప సర్పంచ్ వీరనాగప్ప,మాజీ సర్పంచ్ అల్లింగప్ప,నాగేంద్ర,దానియేలు తదితరులు ఉన్నారు.

## వైసిపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### :- పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి



**పత్తికొండ,ఆగస్టు 2,ప్రభాతవార్త :** వైసిపి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవి అన్నారు. పట్టణంలోని ఆర్టీసి బస్సు ప్రాంగణంలో రూ.40లక్షల వ్యయంతో పూర్తిచేసిన సిసిరోడ్డు నిర్మాణాన్ని మంగళవారం ఎమ్మెల్యే శ్రీదేవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ గత 30సం॥లుగా నేతలు మారినా బస్సు ప్రాంగణంలో ప్రయాణికుల కష్టాలు పట్టించుకునేనాథుడే లేకపోయాడని అయితే వైసిపి ప్రభుత్వంలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి సిసిరోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. బస్టాండ్ ఆవరణలో కొద్దిపాటి వర్షానికే బురదనీటితో నిండిపోయి ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారని సిసిరోడ్డు నిర్మాణాలు చేయడంతో ప్రయాణికుల కష్టాలు తీరాయన్నారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుతస్తుందన్నారు. నియోజకవర్గంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. బస్సు ప్రాంగణంలో సిసిరోడ్డు వేయడంతో ప్రయాణికులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణా అధికారి శ్రీనివాసులు,డిప్యూటీ చీఫ్ మెకానిక్ ఇంజనీర్ రజియా సుల్తానా, డిపో మేనేజర్ రఫిక్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్రరావు,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సిఎం రావు,ఎమ్మెల్యే పిఏ మల్లికార్జునరెడ్డి,ఎంపిపి నారాయణదాసు,సర్పంచ్ కొమ్ము దీపిక,మాజీ సర్పంచ్ సోమశేఖర్,మండలంలోని సర్పంచ్‌లు,నాయకులు, వార్డుమెంబర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డలకు శ్రేష్టం

**తుగ్గలి,ఆగస్టు 2,ప్రభాతవార్త :** తల్లి పాలు పిల్లలకు ఎంతో శ్రేష్టమని ఎంపీటీసీ రాజు,విఆర్‌ఓ రెహమాన్, పంచాయితీ సెక్రటరీ రాజు నాయక్,సచివాలయ మహిళా పోలీస్ శాంతకుమారిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలి ఎస్సీ కాలనీలోని అంగన్‌వాడి కేంద్రం నందు తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల వ్యాధి నిరోదక శక్తిని పెంపొందించేందుకు తల్లిపాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. బాలింతలు సరైన పోషకాహారం తీసుకుంటే పాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. పిల్లలకు పోత పాలు పట్టే దానికంటే తల్లిపాలు ఇవ్వడమే మంచిదన్నారు. అలాగే బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన పోషకాహార సూచనలు ఇతర అంశాలపై బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు రమిజా, జ్యోతి,కాంతమ్మ,ఆశా కార్యకర్తలు ఆనందమ్మ,షకీనాబీ,ఎస్తేరు నాగమణి, అంగన్‌వాడి ఆయాలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పింగలి వెంకయ్య జయంతి

**హొళగుంద,ఆగస్టు 2,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలోని పంచాయతీ కార్యాలయంలో మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు,భారత జాతీయ పతాక రూపకర్త కెసి పింగలి వెంకయ్య జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సచివాలయ పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్,సచివాలయ ఇంజనీరు అసిస్టెంట్ లక్ష్మణ్‌లు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపాన ఉన్న మువ్వ మండలంలో బట్ల పెనుమర్రు గ్రామంలో హనుమంతుడు,వెంకటరత్నమ్మ దంపతులకు జన్మించారన్నారు. మద్రాసులోని ప్లేగు ఇన్‌స్పెక్టర్ శిక్షణ పూర్తి చేసి కొంతకాలం బళ్లారిలో ప్లేగ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారన్నారు. శ్రీలంక వెళ్లి కొలంబో సిటీ కాలేజీలో పొల్‌టెక్నికల్ ఎకనామిక్స్ ప్రత్యేక విషయంగా చదివి కెంప్‌బ్రిడ్జ్ సీనియర్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారన్నారు. కొంతకాలంగా రైల్వే గార్డ్‌గా పనిచేశారన్నారు. ఆ తర్వాత ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి లాహోర్‌లోని బిఏవి కాలేజీలో చేరి సంస్కృతం,ఉర్దూ,జపాన్ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారన్నారు. అప్పటి నుండి జపాన్ వెంకయ్య అని పిలిచేవారన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది,వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి

**ఆస్పరి,ఆగస్టు 2,ప్రభాతవార్త :** గ్రామాల్లో ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాలకృష్ణ అన్నారు. మంగళవారం వ్యకాస ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానుద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఏపి వ్యకాస జిల్లా కమిటీ పిలుపుమేరకు ఈ నెల 5వ తేదీన చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాను నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాను గ్రామాల్లో ప్రజలు, కార్మిక సంఘం నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలో ఉన్న నిరుపేద కుటుంబాల సమస్యలు, కూలీల సమస్యల పరిష్కారం కోసమే ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 200రోజులు పనిదినాలు కల్పించి వారి వేతనం రూ.600లు ఇవ్వాలని,ఉపాధి పథకం పాతపద్ధతిలో కొనసాగించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు,వీరేష్,వెంకటేష్,కాశన్న తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఆర్డీవోకు సన్మానం

**ప్యాపిలి ఆగస్టు2(ప్రభాతవార్త):** అనంతపురం జిల్లాలోని ధర్మవరం ఆర్డీవోగా డాక్టరు తిప్పేనాయక్ బాధ్యతలను స్వీకరించారు. ఆర్డీవోగా బాధ్యలను స్వీకరించిన తిప్పేనాయక్‌ను మంగళవారం మండలంలోని అలేబాద్‌తాండకు చెందిన డి.లక్ష్మనాయక్, ఎం.లక్ష్మనాయక్, రామకోటినాయక్, పీక్లనాయక్, భీముడునాయక్, గోవిందునాయక్, మద్దిలేటినాయక్, హరినాయక్, వెంకటేష్‌నాయక్, స్వామినాయక్, ఏబిటి మార్పుకోసం సంఘం ఉపాధ్యాక్షులు పి.తిరుపాల్‌నాయక్, సభ్యులు శంకర్‌నాయక్‌లు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మవరం ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన తిప్పేనాయక్ నంద్యాల జిల్లాలోని ప్యాపిలి మండలంలోని మారుమూల తాండ అయిన అలేబాద్‌తాండకు చెందిన వారని పేర్కొన్నారు. చిన్న ఉద్యోగం నుండి అంచెలంచెలుగా ఎదిగిన తిప్పేనాయక్ అలేబాద్‌తాండ ముత్యంగా నిలిచారని కోనియాడారు. ధర్మవరం ఆర్డీవోగా తిప్పేనాయక్ బాధ్యతలను స్వీకరించడం ఆనందంగా ఉందన్నారు. భవిష యత్తు మరిన్ని ఉన్నతస్థానాలను తిప్పేనాయక్ చేరుకోవాలని కోరారు.

